నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

ములుగు
జయశంకర్ భూపాలపల్లి

బుధవారం 22 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 22, 2023
MULUGU
JAYASHANKAR BHUPALPALLY
పేజీలు : 12
PAGES

'లంబాడాలు, ఆదివాసీలు, కోయలను దశాబ్దాలు పాలించిన కాంగ్రెస్ పట్టించుకోలేదు.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక తండాలన్నింటినీ పంచాయతీలు చేసినం.. ప్రతి తండాకు రోడ్లు వేసినం.. వజ్రాయుధం లాంటి ఓటును మంచివాళ్లకు వేస్తే మంచి జరుగుతుంది.. లేదంటే ఐదేళ్లు ఏడ్వాల్సి వస్తుంది.. రైతుబంధు, 24గంటల కరెంటు కొనసాగాలంటే రెడ్యా నాయక్‌ను గెలిపించాలె' అని సీఎం కేసీఆర్ కోరారు. బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి డీఎస్ రెడ్యా నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం మరిపెడలో నిర్వహించిన నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో వేలాది మంది ప్రజలనుద్దేశించి ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడారు. డోర్నకల్‌లో వంద పడకల ఆసుపత్రి, డిగ్రీ కాలేజీ, ఇంకా మిగిలిన పనులన్నీ చేయించే బాధ్యత తనదని, సీనియర్ నాయకుడైన రెడ్యానాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

- మహబూబాబాద్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ)



డోర్నకల్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన అభివాదం చేస్తున్న అభ్యర్థి రెడ్యానాయక్

- వేలాది మంది రాకతో బీఆర్ఎస్ సభ గులాబీమయం
- మార్మోగిన 'గులాబీల జెండలే..' పాట
- సభికులను ఉర్రూతలూగించిన ఏపూరి, జానులిరీ గానం
- ఉత్సాహంగా స్టెప్పులేసిన మహిళలు, యువత
- కారు రావాలి.. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటూ మిన్నంటిన నినాదాలు
- డోర్నకల్ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం

సెంటర్ స్ప్రెడ్‌లో..

# మరిపెడ జనసంద్రం..



డోర్నకల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభతో మరిపెడ జనసంద్రమైంది. నియోజకవర్గ నలుమూలల నుంచి తరలివచ్చిన వేలాది మంది ప్రజలు, పార్టీ శ్రేణులు, జెండాలతో పట్టణమంతా గులాబీ వర్ణం పులుముకుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ రాక కోసం రెండు గంటల ముందే ర్యాలీగా చేరుకోవడంతో సభా ప్రాంగణం నిండిపోయింది. కళాకారులు ఏపూరి సోమన్న, యూట్యూబ్ స్టార్ జానులిరీ ఆటాపాట సభికులను ఉర్రూతలూగించింది. 'రెడ్యాను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆయనకు మంచి హోదా కల్పిస్తా'నని కేసీఆర్ చెప్పిన సమయంలో కేరింతలు, చప్పట్లతో ఆవరణంతా మార్మోగింది. ఈ సందర్భంగా 'కారు రావాలి.. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి' నినాదాలతో హోరెత్తగా, అంచనాకు మించి సభ విజయవంతమైంది.

- నర్సింహులపేట/కురవి/దంతాలపల్లి/మరిపెడ, నవంబర్ 21




# 24 గంటల కరెంటు ఉండాలంటే రెడ్యాను గెలిపించాలె

ఆయనను గెలిపిస్తే ఇంతకంటే మంచి హోదాలో ఉంటడు

## డోర్నకల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తాం

### వజ్రాయుధం లాంటి ఓటును మంచివాళ్లకేస్తే మంచి జరుగుతుంది

లేదంటే ఐదేళ్లు ఏడ్వాల్సి వస్తది.. లంబాడా, ఆదివాసీ, కోయలను కాంగ్రెస్ పట్టించుకోలేదు

బీఆర్ఎస్ వచ్చాకే తండాలన్నింటినీ పంచాయతీలు చేసినం.. డోర్నకల్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్


డోర్నకల్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన జనం

# ముస్లింలకు కాంగ్రెస్ చేసింది శూన్యం

## ఆర్ఎస్ఎస్‌లో పని చేసిన రేవంత్‌రెడ్డి మైనార్టీలకు ఏం చేస్తడు ?



మైనార్టీల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న హోం శాఖ మంత్రి మహమూద్ అలీ

- కేసీఆర్‌తోనే ముస్లిం, మైనార్టీల అభివృద్ధి.. రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ
- ముస్లింలకు సోదరుడిగా పని చేశా
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- 15వేల ఓట్లు కారుకే వేయాలి
- ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య
- భూపాలపల్లి బీఆర్ఎస్ కార్యాలయంలో మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం

3

# కష్టాలు తెలిసిన నాగజ్యోతిని గెలిపించండి


మల్లంపల్లిలో నిర్వహించిన రోడ్‌షోలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి

- ఆమెతోనే ములుగు నియోజకవర్గ అభివృద్ధి
- కాంగ్రెస్ అభ్యర్థిని చిత్తు చిత్తుగా ఓడించాలి
- మంత్రి సత్యవతిరాథోడ్
- ములుగుపై గులాబీ జెండా ఎగురవేసి జగదీశ్వర్ కోరిక నెరవేర్చాలి
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి
- అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా
- ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

3